



# కరపత్రం

SINCE 2014

గురువారం జనవరి 15, 2026 | సంపుటి : 2 | సంచిక : 100 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


## మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు

స్వయంగా పొంగలి వండిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,జనవరి14: పొంగల్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తమిళ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీలోని కేంద్రమంత్రి మురుగన్ నివాసంలదరో పొంగల్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా తొలుత ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రధాని నిర్వహించారు. అనంతరం ఆయనే స్వయంగా పొంగల్ వండారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ గోవులకు పూజ చేశారు. పొంగల్ వేడుకల్లో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు. మరోవైపు ఈ పొంగల్ వేడుకను పలువురు ప్రముఖులు ఘనంగా జరుపుకుంటున్నారు. అలానే దేశ వ్యాప్తంగా ప్రజలు వివిధ రకాల వంటకాలు చేసుకుని, ఇళ్లను అలకరించుకుని పండుగను ఘనంగా

## జర్నలిస్టుల అరెస్టు దారుణం

▪ విచారణ జరిగే లోపే అరెస్టులు ఎందుకు ▪ రేవంత్ రెడ్డిలో భయం నాటుకుందేమో ▪ మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,జనవరి14 :
తెలంగాణలో జర్నలిస్టుల అక్రమ అరెస్టుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ప్రజాస్వామ్యపు నాలుగో స్తంభమైన జర్నలిజం పట్ల, జర్నలిస్టుల పట్ల తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనైతికమని తెలిపారు. ఓ న్యూస్ రిపోర్ట్ విషయంలో తలెత్తిన వివాదంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన 8 మంది సభ్యుల స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ ఇంకా విచారణ జరుపుతూనే ఉందని..



మిగతాది 2లో

## 18న ఖమ్మం జిల్లాలో సిఎం పర్యటన
## సిపిఐ మహాసభలకు రేవంత్ హాజరు



ఖమ్మం,జనవరి14
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న సీపీఐ జాతీయ మహసభల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. అదేరోజు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో రూ.25 కోట్లతో నూతనంగా నిర్మించిన మద్దులపల్లి మార్కెట్ యార్డ్, రూ.25 కోట్లతో నిర్మించిన నర్సింగ్ కళాశాల ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అదేవిధంగా రూ.108 కోట్లతో నిర్మించబోయే జేఎన్‌టీయూ భవన నిర్మాణానికి వర్చువల్‌గా సీఎం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. అందులో భాగంగా మద్దులపల్లి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని సీపీ సునీల్‌దత్, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ పిల్లి.రాంప్రసాద్, మార్కెట్ చైర్మన్ హరినాదబాబులు పరిశీలించారు.

## మహబూబ్‌నగర్, నల్గొండలు
## వెనకబడిన జిల్లాలు

» ఇప్పుడే అభివృద్ధి దిశగా సాగుతున్నాయి

» జిల్లా పర్యటనలో పలు కార్యక్రమాలకు మంత్రుల శ్రీకారం



మిగతాది 2లో

## తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు రిజర్వేషన్ల కసరత్తు

హైదరాబాద్:
తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం పురపాలక శాఖ రిజర్వేషన్ల కసరత్తు ప్రారంభించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా స్థానాల సంఖ్య ఖరారు చేసింది. 121 మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్ల సంఖ్యను ఖరారు చేసింది. మున్సిపాలిటీల్లో జనరల్ 30, జనరల్ మహిళ 31, ఎస్టీ జనరల్ 3, ఎస్టీ మహిళ 2, ఎస్సీ జనరల్ 9, ఎస్సీ మహిళ 8, బీసీ జనరల్ 19, బీసీ మహిళలకు 19 స్థానాలను కేటాయిస్తున్నారు.
పది కార్పొరేషన్లలో జనరల్ 1, జనరల్




మహిళ 4, బీసీ జనరల్ 2, ఎస్సీ 1, ఎస్టీ 1, బీసీ మహిళలకు 1 స్థానాలను కేటాయిస్తున్నారు. ఈ నెల 17న రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీ స్థానాల కేటాయింపు.. డెడికేటెడ్ నివేదిక ఆధారంగా బీసీ స్థానాల సంఖ్య కేటాయింపు జరుగుతోంది.



మిగతాది 2లో

## తప్పు చేయకపోతే ఎందుకు భయపడుతున్నారు?

హైదరాబాద్:
ఒక మహిళా ఐఏఎస్ అధికారిపై వ్యక్తిగత విమర్శలు చేసిన వ్యవహారంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఈ కేసులో మీడియా ప్రతినిధుల అరెస్టుపై సీపీ స్పందించారు. "మీడియా ప్రతినిధులు విచారణకు సహకరించాలి. నిందితులు ఎక్కడున్నా పట్టుకొస్తాం. ఓ టీవీ ఛానెల్ సీఈవో ఎక్కడ ఉన్నారు?




## సంగారెడ్డి జిల్లాలో దారుణం

**ఉరితాళ్లుగా చైనా మాంజా**
**బైకర్ మెడకు తగిలి కోసుకున్న మెడ**
**తీవ్రగాయంతో మృతి చెందిన వ్యక్తి**

**సంగారెడ్డి,జనవరి14**
సంగారెడ్డి మండలం పసల్వాడి గ్రామంలో భయానక ఘటన చోటుచేసుకుంది. చైనా మాంజా మెడకు తగిలి గొంతు కోసుకుపోవడంతో ఓ ద్విచక్రవాహనదారుడు ప్రాణాలు కోల్పోయాడు.




## ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలి: పవన్ కల్యాణ్



అమరావతి:
తెలుగు రాష్ట్రాల్లోని పల్లెలు సంక్రాంతి శోభతో కళకళలాడుతున్నాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ (ఞఖఝఅ ఖఝశ్రీఝఅ) అన్నారు. ఈ పండుగ అనగానే మన మదిలో మెదిలేది భోగిమంటలు, గంగిరెద్దులు, రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, సంప్రదాయ పందేలు, కొత్తదుస్తులు, పిండి వంటలేనని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో ఏపీ అంతటా ప్రశాంతత వెల్లివిరుస్తోందన్న సంగతిని వేరే ప్రస్తావించవలసిన అవసరం లేనేలేదన్నారు. "శాంతి, సామరస్యం ఉన్నచోట రోజూ పండుగే. ఇలాంటి తరుణంలో జరుగుతున్న ఈ సంక్రాంతితో ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలని కోరుకుంటున్నాను. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించి ఉత్తరాయణ పుణ్యాన్ని ప్రసాదించే ఈ పండుగ తెలుగువారందరికీ సర్వైశ్వర్యం ప్రసాదించాలని దేవుడిని కోరుకుంటున్నాను" అని పవన్ పేర్కొన్నారు.

## ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్ట్ దుర్మార్గం

» పండగపూట కక్షసాధింపు చర్యలు తగవు

» బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,జనవరి14 :
ఎన్టీవీ జర్నలిస్టుల అక్రమ అరెస్టును మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. పాలన చేతగాని సర్కారు.. పండగ పూట జర్నలిస్టులపై కక్ష్య సాధింపు చర్యలకు దిగటం సిగ్గుచేటు అని విమర్శించారు. మీ రాజకీయ వికృత క్రీడల్లో తెలంగాణ ఉద్యమకారులైన జర్నలిస్టులను బలి చేస్తారా అని మండిపడ్డారు. ఇళ్లల్లో చొరబడి అర్ధరాత్రి వేళ అరెస్టులు చేయడానికి వాళ్లేమైన తీవ్రవాదులా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల వరుస అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్‌రావు అన్నారు. ఇది ప్రజాస్వామ్యంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న దాడి అని ఆరోపించారు.



2లో..



02

## జిల్లాలను మారిస్తే తీవ్ర పరిణామాలు

» మాజీ స్పీకర్ మధుసూధనాచారి హెచ్చరిక

హనుమకొండ,జనవరి14 :
రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ప్రజాపాలన కాదు ప్రతీకార పాలన కొనసాగిస్తుందని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి ధ్వజమెత్తారు. బుధవారం హనుమకొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్

# తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి

మొదటిపేజీ తరువాయి
చాలా ప్రాంతాల్లో కోడి పందేలకు బరులు ముస్తాబయ్యాయి. ఈ పందేలను చూసేందుకు దూరప్రాంతాల ప్రజలు సైతం పెద్దఎత్తున తరలివస్తున్నారు. బరుల్లో ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటుచేశారు నిర్వాహకులు. అయితే.. గతంలో లాగానే ఈసారీ కోట్ల రూపాయల్లో పందేలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కోనసీమ జిల్లా అమలాపురంలో కోడిపందేలు, గుండాటలు ప్రారంభమయ్యాయి. ప్రతి గ్రామంలోనూ కోడిపందేలు, గుండాటలు ఏర్పాటయ్యాయి. 'మూడు బరులు.. ఆరు బోర్డులు' అన్నట్లు నిర్వాహకులు ఏర్పాట్లుచేశారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 150కిపైగా కోడిపందేల బరులు ముస్తాబయ్యాయి. గుడివాడ నియోజకవర్గంలో సంక్రాంతి కోడిపందేలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. కోడిపందేలు, కోత ముక్కలో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్న పరిస్థితి. బరులు జాతరను తలపిస్తున్నాయి. హోరాహోరీగా కోడి పందేలు జరుగుతున్నాయి. కోడి పందేలను చూసేందుకు జనం పెద్దఎత్తున తరలివచ్చారు. గుడివాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో బరులను ఏర్పాటుచేశారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలో కోడి పందేలు జోరుగా మొదలయ్యాయి. కైకలూరు మండలం భుజబలపట్నంలో ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటుచేసి మరీ కోడిపందేలను నిర్వహిస్తున్నారు. ఈ పందేలను ఎమ్మెల్సీ జయమాంగళ వెంకటరమణ తిలకించారు.

కాకినాడ జిల్లా పెద్దాపురం, జగ్గంపేట నియోజకవర్గాల్లో కోడిపందేలు ప్రారంభమయ్యాయి. బరుల్లో భారీ లైవ్ స్క్రీన్లను ఏర్పాటుచేయడంతో పాటు నాయకులు, ప్రజలు కూర్చుని చూసేందుకు బరిచుట్టూ స్టేజ్‌ను నిర్వాహకులు ఏర్పాటుచేశారు.

## మహబూబ్‌నగర్, నల్గొండలు వెనకబడిన జిల్లాలు

మొదటిపేజీ తరువాయి
మహబూబ్‌నగర్, నల్గొండలు వెనకబడిన జిల్లాలని.. ఇప్పుడు ఈ రెండు జిల్లాలు అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వాకిటి శ్రీహరి పర్యటించారు. ఈ సందర్భంగా భూత్పూర్‌లో వివిధ అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం.. కోమటిరెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రాంత బిడ్డ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి జరుగుతోందన్నారు. నేడు రూ.60 కోట్లతో మూడు మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. అలాగే కురుమూర్తి స్వామి దేవాలయానికి ఘాట్ రోడ్డు కోసం రూ.140 కోట్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 90 శాతం పనులు పూర్తయినట్లు బీఆర్ఎస్ చెబుతోందని.. కానీ రూ.27000 కోట్లు మాత్రమే ఎలా ఖర్చు అయిందని ఆయన ప్రశ్నించారు. దక్షిణ తెలంగాణపై కేసీఆర్‌కు ప్రేమ లేదని.. అందుకే ఇక్కడ కేవలం మూడు సీట్లు మాత్రమే వచ్చాయని మంత్రి వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా దక్కలేదని విమర్శించారు.

20 రోజుల్లో మునిసిపల్ ఎన్నికలు, త్వరలో జిల్లా పరిషత్ ఎన్నికలు రాబోతున్నాయని కోమటిరెడ్డి వెంకట రెడ్డి తెలిపారు. ఈ రెండు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా ఉండాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఎప్పుడో ఒకసారి బయటకు వచ్చేవారని.. కానీ రేవంత్ రెడ్డి ఎల్లవేళలా ప్రజల్లోనే ఉంటారని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూత్పూర్ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో దారుణం

మొదటిపేజీ తరువాయి
మృతుడిని బిహార్ కి చెందిన అద్వైక్‌గా గుర్తించారు పోలీసులు. కొంతకాలంగా అతడు పసల్వాడిలోని ఓ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. బుధవారం అతను బైక్‌పై వెళ్తుండగా చైనా మాంజా రోడ్డుకు అడ్డంగా వేళాడుతోంది. అది కంటికి కనిపించకపోవడంతో ఒక్కసారిగా అతని గొంతుకు చుట్టుకుని కోసేసింది. ఈ ప్రమాదంలో తీవ్ర రక్తస్రావంతో బాధితుడు ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకుండా పోయింది. మాంజా గొంతుకు లోతుగా కోసుకోవడంతో అద్వైక్ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. చైనా మాంజా వల్ల మనుషులు, పక్షులు, జంతువులు తీవ్ర ప్రమాదంలో పడుతున్నాయని ఇప్పటికే నిపుణులు హెచ్చరికలు జారీ చేశారు. అయినప్పటికీ చైనా మాంజా విక్రయాలు కొనసాగుతుండటంతో అనేక మంది గాయపడుతున్నారు. కాగా.. తెలంగాణలో చైనా మాంజా విక్రయం, వినియోగం, రవాణా పూర్తిగా నిషేధించిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లో పోలీసులు ముమ్మరంగా దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో రూ.1.24కోట్ల విలువైన చైనా మాంజా స్వాధీనం చేసుకున్నారు. చైనా మాంజా విక్రయిస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసిన పోలీసులు దాదాపు 143 మందిని అరెస్టు చేశారు. వేలాదిగా బాబిన్లను పట్టుకున్నారు. అటు సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాల్లోనూ పోలీసులు తనిఖీలు చేసి.. చైనా మాంజా విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు. చైనా మాంజాను పూర్తిగా నిషేధించాలని.. ఎక్కడైనా ఈ మాంజాను విక్రయించినా, వినియోగించినా సమాచారం ఇవ్వాలని ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## తప్పు చేయకపోతే ఎందుకు భయపడుతున్నారు?

మొదటిపేజీ తరువాయి
పిలిస్తే.. విచారణకు రావాలి కదా. రిపోర్టర్లు ఎందుకు పారిపోతున్నారు. అప్పటికప్పుడు ఫ్లైట్ టికెట్లు బుక్ చేసుకుని బ్యాంకాక్ పారిపోయేందుకు ప్రయత్నిస్తేనే అదుపులోకి తీసుకున్నాం. మరో రిపోర్టర్ విచారణకు వస్తానని చెప్పి సెల్ ఫోన్ స్విచ్చాఫ్ చేసుకున్నారు. అందుకే వారిని అరెస్ట్ చేసి విచారిస్తున్నాం. త్వరలోనే అన్ని వివరాలు వెల్లడిస్తాం అంతా చట్ట ప్రకారమే చేస్తాం. చట్టం తనపని తాను చేసుకుపోతుంది. ప్రజా జీవితంలో విమర్శలు సహజం. విమర్శలు సహేతుకంగా ఉండాలి. ఎలాంటి ఆధారాలు లేకుండా మహిళా అధికారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం క్రూరత్వమే. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్నారు. మహిళా అధికారులపై అసత్య కథనాలు ప్రసారమైతే వాళ్లు సమాజంలో ఎలా పనిచేయగలుగుతారు. మహిళా అధికారులను కించపరుస్తూ వార్తలు ఎలా రాస్తారు. అందరూ ఆత్మ విమర్శ చేసుకోవాలి.సీఎంపై అవమానకర వార్తలు వేయడంతో మరో కేసు నమోదైంది. ఈ రెండు కేసులకు సంబంధించి సిట్ విచారణ జరుపుతోంది"అని సీపీ తెలిపారు.

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ 29మంది మావోల లొంగుబాటు

మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లా గోగుండ ప్రాంతానికి చెందిన 29 మంది మావోయిస్టులు బుధవారం పోలీసుల సమక్షంలో లొంగిపోయారు. దండకారణ్య ఆదివాసీ కిసాన్ మజ్దూర్ సంఘం (డీఏకేఎమ్ఎస్) నేత పొడియం బుధ్రాతో పాటు డీఏకేఎమ్ఎస్, జనత సర్కార్ వింగ్ వర్గాలతో పాటు ఇతర మావోయిస్టులు పోలీసులు ముందు లొంగిపోయారు. తమ ఆయుధాలను సరెండర్ చేశారు. పొడియం బుధ్రాపై రూ.2 లక్షల రివార్డు ఉంది. మావోయిస్టుల పునరావాసం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా అనేక మంది మావోయిస్టులు ఆయుధాలను త్యజించి జనజీవన స్రవంతిలోకి వస్తున్నారని చెప్పారు. నక్సలిజంను వీడి సామాన్య జనజీవనాన్ని అవలంబించాలని ఈ సందర్భంగా ఇతర మావోలకు ఆయన పిలుపునిచ్చారు. కొంతకాలంగా మావోయిస్టుల లొంగుబాట్లు కొనసాగుతుండటంతో గోగుండ ప్రాంతంలో (దర్భా డివిజన్) ఉద్యమ ప్రాబల్యం మరింతగా తగ్గినట్లైంది. గోగుండలో సెక్యూరిటీ క్యాంపు ఏర్పాటుతో మావోయిస్టుల కార్యకలాపాలు చాలా వరకూ తగ్గిపోయాయని పోలీసు వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా మావోయిస్టు మద్దతుదారుల నెట్‌వర్క్ బలహీనపడిందని, ఫలితంగా సరెండర్లు పెరిగాయని చెబుతున్నారు. జనవరి 8న దంతేవాడలో 63 మంది సరెండర్ కాగా అంతకుముందు రోజున రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1500 మంది లొంగిపోయారు. ఈ ఏడాది మార్చ్ 31 నాటికి నక్సలిజంను రూపుమాపాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే.

## తమిళనాడులో 23న మోడీ పర్యటన అదేరోజు చెన్నైలో బహిరంగ సభకు ప్లాన్

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్డీయే తరపున ప్రచార సభలో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్రమోదీ ఈ నెల 23న రాష్ట్రానికి రానున్నారు. ఈ మేరకు ప్రధాని పర్యటన ఖరారైందని బీజేపీ రాష్ట్ర నాయకులు తెలిపారు. అదే సమయంలో ముందుగా అనుకున్నట్లు సభను మదురైకి బదులుగా రాజధాని నగరం చెన్నైలో ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్డీయేలో చేరిన అన్నాడీఎంకే ప్రచారంలో అన్ని పార్టీల కంటే ముందంజలో ఉంది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాష్ట్రంలో ఎన్డీయేని బలపరచటంపై ప్రత్యేక దృష్టిని సారిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మదురై నగరంలో ప్రధాని ప్రచార సభ ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు నిర్ణయించారు. గత వారం బీజేపీ నేత నయినార్ నాగేంద్రన్ మదురై ప్రచార సభకు అనువైన ప్రాంతాలను కూడా పరిశీలించారు. ఈ నేపథ్యంలో ఉన్నట్టుండి ప్రధాని మోదీ సభను రాజధాని నగరం చెన్నైలో నిర్వహించాలని నిర్ణయించారు. రాష్ట్ర నాయకులు తీసుకున్న ఈ నిర్ణయానికి బీజేపీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.దీంతో నయినార్ నాగేంద్రన్ నగరంలో మోదీసభకు అనువైన రెండు ప్రాంతాలను ఎంపిక చేశారు. మహాబలిపురం సమీపం తిరువిడందై వద్ద సైనిక యుద్ధ సామగ్రి ప్రదర్శన జరిపిన ప్రాంతం మోదీ సభకు అనువుగా ఉంటుందని భావిస్తున్నారు. ఈ స్థలంతోపాటు పూందమల్లి వద్దనున్న 'వేల్స్ ఫిల్మ్‌సిటీ' ప్రాంతాన్ని కూడా ఆయన పరిశీలించారు. ఈ రెండు ప్రాంతాలే కాకుండా చెంగల్పట్టు సమీపంలోను రెండు ప్రాంతాలను ఆయన పరిశీలించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## చనిపోయిందనుకున్న బామ్మ లేచింది

### - బర్త్‌డే వేడుకగా మారిన అంత్యక్రియల ఘట్టం..

ఒక్కోసారి అనూహ్య ఘటనలె, అద్భుతాలు జరుగుతుంటాయి. మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో ఇలాంటి అనూహ్య ఘటన చోటుచేసుకుంది. చనిపోయిందనుకున్న బామ్మ బతికింది. అందరిలోనూ ఆశ్చర్యంతో పాటు, ఆనందం కూడా కలిగింది. అదేరోజు బామ్మ బర్త్‌డే కావడంతో చావుకు వచ్చిన వారంతా కేక్ కట్ చేసి బర్త్‌డే సెలబ్రేట్ చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే...నగరానికి చెందిన 103 ఏళ్ల వృద్ధురాలు గంగాబాయి సఖారే కొన్ని రోజులుగా అస్వస్థతతో బాధపడుతున్నారు. సోమవారం ఉదయం ఆమె మరణించినట్టు కుటుంబసభ్యులు నిర్ధారించుకున్నారు. చివరి చూపు కోసం వివిధ ప్రాంతాల్లో ఉన్న బంధువులంతా వచ్చారు. మంగళవారం ఉదయం అంత్యక్రియలకు ఏర్పాట్లు చేస్తుండగా..వృద్ధురాలి కాలి వేలు కదలడాన్ని ఆమె మనవడు రాకేష్ సఖారే గమనించాడు. వెంటనే అక్కడి వారికి విషయం చెప్పడంతో ఆమె ముక్కులో ఉన్న దూదిని తొలగించగా వృద్ధురాలు శ్వాస తీసుకోవడం ప్రారంభించింది. దీంతో చనిపోయిందనుకున్న గంగాబాయి బతికే ఉన్నందుకు కుటుంబసభ్యులు సంతోషపడ్డారు. వైద్యులు కూడా ఆమెను పరీక్షించి..ఆరోగ్యంగా ఉన్నట్లు వెల్లడించారు. కాగా అదే రోజు గంగాబాయి 103వ పుట్టిన రోజు కూడా కావడంతో వేడుకలను కుటుంబసభ్యులు ఘనంగా జరిపారు. అంతసేపు బాధలో ఉన్న బంధువులంతా బర్త్‌డే కేక్ తిని ఆనందంగా తమ ఇళ్లకు వెళ్లారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో తాజాగా వెలుగులోకి వచ్చింది.

## ఇరాన్‌ను తక్షణమే వీడండి

### - భారతీయులకు విదేశాంగశాఖ హెచ్చరిక

ఇరాన్‌లో కొనసాగుతున్న రాజకీయ అస్థిరత, హింసాత్మక నిరసనలు మరియు భద్రతా పరిస్థితుల దృష్ట్యా, భారత ప్రభుత్వం తన పౌరులకు ఒక హెచ్చరిక జారీ చేసింది. ఇరాన్‌లోని అన్ని భారతీయ పౌరులు, విద్యార్థులు, యాత్రికులు, వ్యాపారవేత్తలు లేదా పర్యాటకులు అందుబాటులో ఉన్న మార్గాలను ఉపయోగించి వీలైనంత త్వరగా దేశం విడిచి వెళ్లాలని టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం కోరింది. జనవరి 5న భారత ప్రభుత్వం జారీ చేసిన సలహాకు ఈ సలహా పొడిగింపు అని రాయబార కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది.. ఇరాన్‌లో నిరంతరం మారుతున్న పరిస్థితుల దృష్ట్యా , వాణిజ్య విమానాలు సహా అందుబాటులో ఉన్న ఏదైనా రవాణా మార్గం ద్వారా భారతీయ పౌరులు ఇరాన్‌ను విడిచి వెళ్లాలని సూచించారు.ఇరాన్‌లో ఉన్న అన్ని భారతీయ పౌరులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ఎటువంటి నిరసనలు లేదా రద్దీగా ఉండే ప్రాంతాలకు దూరంగా ఉండాలని మరియు పరిస్థితిపై తాజా పరిస్థితుల కోసం స్థానిక మీడియాను ఫాలో కావాలని భారత రాయబార కార్యాలయం తెలిపింది.. భారత పౌరులు తమ ప్రయాణ మరియు ఇమ్మిగ్రేషన్ పత్రాలన్నింటినీ పాస్‌పోర్ట్‌లు మరియు గుర్తింపు కార్డులు వంటివి ? ఎల్లప్పుడూ తమ వద్ద ఉంచుకోవాలని.. తక్షణమే అందుబాటులో ఉండాలని రాయబార కార్యాలయం కోరుతోంది. వారికి ఏదైనా సహాయం అవసరమైతే వెంటనే భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని కూడా వారు కోరారు. ఇటీవలి ఇరాన్‌లో విస్తృత నిరసనలు, హింస మరియు భద్రతా చర్యలు జరిగాయి, దీనివల్ల విదేశీ పౌరుల భద్రత గురించి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్‌పై సైనిక చర్య తీసుకుంటామని అమెరికా బెదిరిస్తూనే ఉన్న విషయం విదితమే..

## మర్రిచెట్టుకు చేరుకున్న గంగాజలం

### - ఇంద్రాదేవికి పూజలు నిర్వహించిన మెస్రం వంశీయులు

ఆదిలాబాద్ జిల్లా ఇందవెల్లి మండలం కేస్లాపూర్ నాగోబా జాతరలో భాగంగా ఇంద్రాదేవికి మెస్రం వంశీయులు పూజలు నిర్వహించారు. మహాపూజకు అవసరమైన పవిత్ర గంగాజలాన్ని జన్నారం మండలంలోని హస్తిన మడుగు నుంచి తెస్తున్నమెస్రం వంశీయులు బుధవారం ఇంద్రవెల్లిలోని ఇంద్రాదేవి ఆలయానికి చేరుకున్నారు. సంప్రదాయ వాయిద్యాల మధ్య వచ్చి ఆలయం ఎదుట ఉన్న మర్రి చెట్టుపై గంగాజలం భద్ర పరిచారు. ఇంద్రాదేవికి పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం కేస్లా పూర్ కు బయల్దేరి వెళ్లారు. అక్కడి మర్రి చెట్లపై గంగా జలాన్ని ఉంచి జనవరి 28 మహా పూజ రోజున ప్రత్యేకంగా నాగోబాకు అభిషేకాలు చేస్తారు.

## ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్ట్ దుర్మార్గం

మొదటిపేజీ తరువాయి
తెలంగాణ జర్నలిస్టుల ఆత్మగౌరవంపై పని గట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రత్యక్ష దాడి అని అన్నారు. జర్నలిస్టుల అరెస్టులు, మీడియా– డిజిటల్ మీడియాపై సిట్లతో ఎవర్ని కాపాడుతున్నారు? ఎవరిని వేటాడుతున్నారు? అని ప్రశ్నించారు. మీ స్వార్థ రాజకీయాల కోసం ప్రజాస్వామ్య హననానికి పాల్పడటం దుర్మార్గమని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి.. ఇదేనా నీ ప్రజాపాలన? ఇదేనా మీరు చెప్పిన ప్రజాస్వామ్య పునరుద్ధరణ? అని ప్రశ్నించారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేశ్, రిపోర్టర్లు పరిపూర్ణచారి, సుధీర్‌లను మంగళవారం రాత్రి పోలీసులు అరెస్టు చేశారు. కుటుంబంతో విదేశాలకు వెళ్తుండగా దొంతు రమేశ్‌ను హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్టు చేయగా.. మరో ఇద్దరు రిపోర్టర్లను సైతం అదుపులోకి తీసుకున్నారు. మహిళా ఐఏఎస్, మంత్రి వార్త వ్యవహారంలో ఎన్టీవీ న్యూస్ ఛానల్‌పై చర్యలకు సిద్ధమైన తెలంగాణ ప్రభుత్వం.. ఈ మేరకు జర్నలిస్టులను అరెస్టు చేశారు.

## జిల్లాలను మారిస్తే తీవ్ర పరిణామాలు

మొదటిపేజీ తరువాయి
భాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయడం రేవంత్ రెడ్డి జేజమ్మ తరం కూడా కాదన్నారు. కేసీఆర్ పాలనా సౌలభ్యం కోసం జిల్లాల విభజనను చేశారని, జిల్లాలను మార్చే దుర్మార్గానికి ఒడిగడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. చేతనైతే ఇచ్చిన హామీ ప్రకారం సాగు సాయాన్ని పెంచి అందించాలని, ఏదో ఒక సాకుతో జిల్లాలలో మార్పులు జరిగితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లాలో మార్పులు జరుగుతే తీవ్రమైన పరిస్థితులు ఏర్పడతాయని ఆయన హెచ్చరించారు. తెలంగాణ ఆత్మగౌరవం, ప్రజల కోసం పోరాడే పార్టీ బీఆర్ ఎస్ పార్టీ అని గుర్తుచేశారు. గతానికి అదనంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యతగల ప్రభుత్వం దానికి భిన్నంగా జిల్లాలు కుదిస్తాం, మార్చేస్తాం అనే బాధ్యతారాహిత ప్రకటనలతో గందరగోళం సృష్టించి వారి ఉపాధి అవకాశాలను దెబ్బతీయడం అత్యంత దుర్మార్గమన్నారు. సమావేశంలో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతం సదానందం, కార్పొరేటర్లు సోదా కిరణ్, నాయకులు ఇమ్మడి రాజు, శోభన్, సల్వాజీ రవీందర్ రావు, పానుగంటి శ్రీధర్, ఎండీ గౌస్‌ఖాన్, ఏలిషా, సౌరం రఘు, సంపతి రఘు, ఎస్కే మహిమూద్, తక్కళ్లపల్లి వినీల్ రావు, ఇమ్మడి స్నేహిత్, జేకే పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అరెస్టు దారుణం

మొదటిపేజీ తరువాయి
ఇంతలోపే రాష్ట్ర ప్రభుత్వం దూకుడుగా వ్యవహరించి, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే జర్నలిస్టుల ఇళ్లపై దాడి చేసి, ఇంటి తలుపులు ధ్వంసం చేసి వారిని అరెస్టు చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. విచారణ పూర్తయ్యాక, తప్పొప్పులు పరిశీలించి చర్యలు తీసుకోవాలి. కానీ.. ఇలా ముందుగానే అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన సిట్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నమ్మకం లేదా? లేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారా? అని నిలదీశారు. అక్రమంగా అరెస్టు చేసిన జర్నలిస్టులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా సిట్‌తో విచారణ జరిపించాలి. అంతే తప్ప జర్నలిస్టులను బెదిరించే, భయపెట్టే చర్యలకు పాల్పడకూడదని డిమాండ్ చేశారు.

## తెలుగు రాష్ట్రాల్లో భోగి సంబరాలు భోగిమంటలు వేసిన రాష్ట్రాల ప్రజలు

తెలుగు రాష్ట్రాల్లో భోగి సంబరాలు మొదలయ్యాయి. వేకువజామునే భోగిమంటలు వేసి ఆనందంగా పండగను ప్రారంభించారు. హైదరాబాద్ తదితర గ్రామాల్లో ఉదయమే భోగిమంటలు వేశారు. గేటెడ్ కమ్యూనిటీల్లో పెద్ద ఎత్తున భోగి జరుపుకున్నారు. ఏపీ వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. మూడు రోజుల సంక్రాంతి పండుగలో తొలిరోజు భోగి సంబరాలు వైభవంగా జరిగాయి. బుధవారం తెల్లవారుజామున ఇంటి ముంగిళ్లలో భోగి సంబరాలు ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు వేసుకుంటూ ఆటపాటలతో రాష్ట్ర ప్రజలు ఉత్సాహంగా గడిపారు . సూర్య భగవానుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే సమయాన్ని 'మకర సంక్రాంతి' అని అంటారు. ఈ పండుగకు సరిగ్గా ఒక రోజు ముందు 'భోగి' పండుగను జరుపుకుంటారు. అలాగే భోగి రోజు సాయంకాలం సమయంలో బొమ్మల కొలువును కూడా జరుపుతారు. రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఉత్సాహంగా భోగి సంబరాల్లో పాలుపంచుకున్నారు. విజయవాడలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. వివాన్ గేటెడ్ కమ్యూనిటీలో అత్యంత వైభవోపేతంగా భోగి సంబరాలు నిర్వహించారు. అటు ప్రముఖ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో భోగి సంబరాలు అంబరాన్నంటాయి. తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లెలో భోగి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వగ్రామం సొంత ఇంటి వద్ద భోగి పండుగ నేపథ్యంలో టెంకాయ, అరటి ఆకులతో ప్రత్యేక తోరణాలతో అలంకరించారు. పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం పెదఅమిరంలో ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు నివాసం వద్ద భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాజకీయ ప్రముఖులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప సభాపతి భోగి మంటలు వెలిగించారు. ఏలూరూ సమీపంలోని దుగ్గిరాలలో నిర్వహించిన సంక్రాంతి వేడుకలలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఎమ్మెల్యే. ఆపై భోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. విశాఖపట్నంలోని ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో మహా సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భోగి మంటలు వేశారు. ఈ వేడుకల్లో పెద్దఎత్తున స్థానికులు పాల్గొన్నారు. ఈనెల 9 నుంచి 16 వరకు కాలేజీ గ్రౌండ్స్‌లో మహా సంక్రాంతి సంబరాలు జరుగనున్నాయి. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా సెట్టింగ్స్, సాంప్రదాయ బద్ధమైన నృత్యాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. నెల్లూరు జిల్లాలో పెద్దఎత్తున భోగి సంబరాలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో నిర్వహించిన భోగి సంబరాల్లో మంత్రి నారాయణ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రజలతో కలిసి భోగి పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందని మంత్రి నారాయణ అన్నారు. ప్రజలందరూ అష్టయిశ్వర్యాలతో తులతూగాలని మంత్రి ఆకాంక్షించారు. విజయవాడలో భోగి మంటలతో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. వాడ వాడలా తెల్లవారుజాము నుంచే ప్రజలు భోగి మంటలు వేశారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో భోగి వేడుకలు నిర్వహించారు. ఎంపీ శాస్త్రోక్తంగా పూజలు చేసి భోగి మంటలు వెలిగించారు. ఈ వేడుకల్లో టీడీపీ నేతలు గద్దె అనురాధ, బొప్పన భవకుమార్ తదితరులు పాల్గొన్నారు. గత ప్రభుత్వంలో జగన్ ఫొటోతో ముద్రించిన పాస్ పుస్తకాలను భోగి మంటల్లో వేశారు టీడీపీ నేతలు. గంగిరెద్దులు, హరిదాసు కీర్తనలతో తెలుగు మహిళలు సందడి చేశారు. విజయవాడ గొల్లపూడిలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పార్థసారథి పాల్గొన్నారు. వేడుకలలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రికి మైలవరం శాసనసభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్, స్థానిక నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆస్తి పత్రాలపై గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ఫొటోతో రూపొందించిన జీవో కాపీలను స్థానిక రైతులు, మంత్రి, ఎమ్మెల్యే కలిసి భోగి మంటలలో వేసి తగలబెట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందని మంత్రి పార్థసారథి తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రపంచమంతా గుర్తిస్తోందన్నారు. వైసీపీ నాయకులకు రాష్ట్రంలో అభివృద్ధి కనిపించకపోవడం సిగ్గుచేటు అంటూ మంత్రి పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు హోంమంత్రి అనిత. అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి మంత్రి నివాసం వద్ద కుటుంబ సమేతంగా భోగి వేడుకలో అనిత పాల్గొన్నారు.

# సమ్యక్ క్రాంతి .. సంక్రాంతి

**శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్**

సంక్రాంతి రోజును మకర సంక్రమణం అని పిలుస్తాము.
ఈ రోజున సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. ఈ సమయంలో గ్రహాలన్నీ ఒకే వరుసలో రావడం అనేది సంక్రాంతి పండుగకు సంబంధించిన ఖగోళ అద్భుత సంఘటన.

- **సమ్యక్ అంటే ఇంగ్లీష్ లో స్ట్రెయిట్ లైన్ అని అర్థం. ఇది ప్రకృతిలో జరిగే క్రాంతి. మార్పు. ఇది సంక్రాంతి రోజున జరుగుతుంది**

సూర్యుడు, బుధుడు, కుజుడు, శుక్రుడు వంటి గ్రహాలు మకర రాశిలో ఒకే వరుసలోకి వస్తాయి.

ముఖ్యంగా సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించినప్పుడు, ఇది ఉత్తరాయణ పుణ్యకాల ప్రారంభాన్ని సూచిస్తుంది.
ఇది సాధారణంగా జనవరి 14 లేదా 15 తేదీలలో వస్తుంది.

- **సంక్రాంతి పండగ పూర్తిగా శాస్త్రీయమైన పండగ**

2026లో వస్తున్న ఈ సంక్రాంతి చాలా ప్రత్యేకమైనది, మరియు అరుదైన గ్రహాల కలయికతో వస్తున్నది.

- **ప్రకృతిలో మార్పుకు సూర్యుడు కేంద్రం ఈ పండగ సూర్యుడికి కృతజ్ఞతగా జరుపుకుంటాము.**
**సంక్రాంతి పండగ ప్రకృతితో అనుబంధాన్ని తెలియజేస్తుంది**

సంక్రాంతి కేవలం ఒక వేడుక మాత్రమే కాదు. ఈ పండగ ఒక శాస్త్రీయ వేడుక. ఈ పండగ వెనుక లోతైన శాస్త్రీయ మరియు ఖగోళ కారణాలు ఉన్నాయి.

దీని ప్రాముఖ్యతను ఈ క్రింది అంశాల ద్వారా అర్థం చేసుకోవచ్చు.

- **ఖగోళ మార్పు**

శాస్త్రీయంగా సంక్రాంతి అంటే సూర్యుడు ఒక




రాశి నుండి మరొక రాశిలోకి ప్రవేశించడం. మకర సంక్రాంతి రోజున సూర్యుడు ధనూ రాశి నుండి మకర రాశిలోకి ప్రవేశిస్తాడు.
దీనితో సూర్యుడి ప్రయాణం ఉత్తరం వైపుకు మళ్లుతుంది, దీనినే 'ఉత్తరాయణం' అంటారు. దీనివల్ల పగటి సమయం పెరిగి, రాత్రి సమయం తగ్గుతుంది.

- **వాతావరణ మార్పు మరియు ఆరోగ్యం**

చలికాలం ముగిసి, ఎండలు మొదలయ్యే సంధి కాలం ఇది. ఈ సమయంలో చర్మ వ్యాధులు రాకుండా ఉండటానికి మరియు రోగనిరోధక శక్తి పెంచుకోవడానికి నువ్వులు, బెల్లం వంటి వేడినిచ్చే ఆహార పదార్థాలను తీసుకోవడం వెనుక శాస్త్రీయ కోణం ఉంది.

- **ప్రకృతి సిద్ధమైన పంట కాలం**

రైతులు తాము పండించిన పంట చేతికి వచ్చే సమయం ఇది. కొత్త ధాన్యాన్ని ఇంటికి తెచ్చుకుని, ప్రకృతికి కృతజ్ఞతలు తెలుపుతూ జరుపుకునే 'రైతు పండుగ' ఇది. గొబ్బెమ్మలు పెట్టడం వెనుక ఉన్న ఆవు పేడ క్రిమిసంహారిణిగా పనిచేస్తుంది.

- **పర్యావరణ శుద్ధి**

భోగి మంటల ద్వారా పాత వస్తువులను కాల్చడం అంటే కేవలం చెత్తను వదిలించుకోవడం మాత్రమే కాదు, ఆ మంటల వల్ల వచ్చే వేడి చలికాలంలో పేరుకుపోయిన బ్యాక్టీరియాను నశింపజేస్తుంది.

**కాబట్టి సంక్రాంతి అనేది శాస్త్రీయం.**
పర్యావరణ విజ్ఞాన శాస్త్రాల కలయిక ఈ సంక్రాంతి.
ఖగోళ మార్పులను గ్రహాల గమనాన్ని అనుసరించి జరుపుకునే సంక్రాంతి పండగ ఒక వేడుక..

**అది మన సంప్రదాయం.**
భారత దేశంలో ప్రతి పండగను ప్రకృతి ఆరాధనకు సూచనగా జరుపుకుంటాము.
ఈ భారత దేశంలో వికసించిన సంస్కృతిని భారతీయ ధర్మం అంటాము. దీన్నే శ్రేష్టమైన సనాతన ధర్మం అని అంటాము. దీన్ని మనం హిందూ ధర్మం అని అంటాము.
హిందూ ధర్మం అనేది భౌగోళిక నామం.
హిమాలయాల నుండి హిందూ మహా సాగరం వరకు విస్తరించిన ఈ నేలను మనం హిందూ భూమి అని హిందుస్తాన్ అని అంటాము.
ఈ హిందూ భూమిలో వికసించిన మన ధర్మం హిందూ ధర్మం.
ఈ భూగోళం పై వికసించిన శ్రేష్టమైన ధర్మం మన సనాతన హిందూ ధర్మం.

# తెలంగాణ రైస్ మిల్లులపై దాడులు

- **9 జిల్లాల్లో భారీ అక్రమాలు వెలుగులోకి**

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

- **తెలంగాణలోని రైస్ మిల్లులపై విజిలెన్స్ ఆకస్మిక దాడులు**
- **రూ.60 కోట్లకు పైగా విలువైన ధాన్యం దారి మళ్లింపు**
- **అక్రమాలకు పాల్పడిన 14 రైస్ మిల్లులపై క్రిమినల్ కేసులు**
- **ఒక మిల్లు మూసివేత, పలు మిల్లుల లైసెన్సులు రద్దుకు సిఫార్సు**
- **నిఘా ఆధారంగా దాడులు చేశామన్న విజిలెన్స్ డీజీ శిఖా గోయల్**

తెలంగాణలోని రైస్ మిల్లుల్లో భారీ కుంభకోణం వెలుగుచూసింది. పేదలకు పంపిణీ చేయాల్సిన ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న రైస్ మిల్లులపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ (పీడీఎస్)
బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న రైస్ మిల్లులపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ (వీ&ఈ

అధికారులు కొరడా ఝుళిపించారు. 9 జిల్లాల్లోని 19 రైస్ మిల్లులపై ఏకకాలంలో జరిపిన ఆకస్మిక తనిఖీల్లో రూ.60 కోట్లకు పైగా విలువైన ధాన్యం దారి మళ్లినట్లు గుర్తించారు. ఈ అక్రమాలకు సంబంధించి 14




మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేయగా, ఒక మిల్లును మూసివేశారు.
ప్రభుత్వం రైతుల నుంచి కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని బియ్యంగా మార్చేందుకు (కస్టమ్ మిల్లింగ్ రైస్ - సీఎంఆర్) రైస్ మిల్లులకు కేటాయిస్తుంది. ఈ బియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా పేదలకు అందిస్తుంది. అయితే, జనవరి 12న మహబూబాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, సూర్యాపేట, నల్గొండ, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని మిల్లులపై దాడులు జరిగాయి. ఈ తనిఖీల్లో 14 మిల్లుల్లో అక్రమాలు జరిగినట్లు తేలింది. మొత్తం 1.90 లక్షల క్వింటాళ్ల ధాన్యం, 1.72 లక్షల బస్తాలు మాయమైనట్లు అధికారులు నిర్ధారించారు.
ప్రధానంగా కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో రూ.19.73 కోట్లు, సూర్యాపేటలో రూ.19.32 కోట్లు, నారాయణపేటలో రూ.15.91 కోట్ల విలువైన ధాన్యం పక్కదారి పట్టినట్లు తేలింది. అక్రమాలకు పాల్పడిన




మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. నష్టాన్ని రాబట్టాలని, వారి లైసెన్సులను రద్దు చేసి, బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని పౌరసరఫరాల శాఖకు సిఫార్సు చేశారు. తీవ్రమైన ఉల్లంఘనల కారణంగా పెద్దపల్లి జిల్లా, సుల్తానాబాద్ మండలం, పూసాల గ్రామంలోని జానకీరామ ఇండస్ట్రీస్‌ను మూసివేశారు.
ప్రభుత్వ నిధుల దుర్వినియోగాన్ని ఏమాత్రం సహించబోమని విజిలెన్స్ డీజీ శిఖా గోయల్ స్పష్టం చేశారు. "నిఘా వర్గాల సమాచారంతోనే ఈ దాడులు నిర్వహించి భారీ మోసాన్ని బయటపెట్టాం. మరో ఐదు మిల్లులకు రికార్డుల నిర్వహణలో లోపాలపై నోటీసులు జారీ చేశాం" అని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.
2025-26 ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించింది. అయితే, ఇలాంటి అక్రమాలు ప్రభుత్వ లక్ష్యాలకు గండికొడుతున్నాయి. భవిష్యత్తులోనూ తనిఖీలు కొనసాగుతాయని, ఎవరైనా అక్రమాలను గుర్తిస్తే టోల్ ఫ్రీ నంబర్ 14432కు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు.

# నాంపల్లి గుట్టపై ఘనంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణం

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దత్తత దేవాలయమైన నాంపల్లి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో బుధవారం శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణోత్సవం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి కన్యాదాతలుగా రాచకొండ రామాచార్యులు- సంధ్యారాణి దంపతులు పాల్గొని మాంగలిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదోక్త పద్ధతిలో స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణ మండపాన్ని మామిడి తోరణాలు, రంగురంగుల పూలతో సుందరంగా అలంకరించామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించామని ఆలయ ఈవో రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని వీక్షించి, ఆశీస్సులు పొందారు.

# శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న సీరియల్ నటుడు




**కరపత్రం ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని బుధవారం సీరియల్ నటుడు హనుమండ్ల ప్రణయ్ దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా హనుమండ్ల ప్రణయ్ మాట్లాడుతూ, సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే ముందు భీమేశ్వర స్వామి దర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. తాను ఇప్పటివరకు 16కు పైగా సీరియళ్లలో నటించినట్లు తెలిపారు.

# ముగ్గులు భారతీయ మహిళల సృజనాత్మకతకు నిలువెత్తు నిదర్శనం

**– మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్**

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట జనవరి 14**

అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రేగోడ్ మండలం చౌదరిపల్లి గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం అదనపు ఎస్పీ మాట్లాడుతూ, ముగ్గులు భారతీయ మహిళల సృజనాత్మకతకు నిలువెత్తు నిదర్శనమని తెలిపారు. ఇంటి ముందర వేసే ప్రతి ముగ్గు కేవలం అలంకరణ మాత్రమే కాకుండా, మన సంస్కృతి, విలువలు, ఆచారాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం (డ్రంక్ అండ్ డ్రైవ్), అతివేగాన్ని నివారించడం, రోడ్డు పై ఉన్న ట్రాఫిక్ సూచికలను గమనిస్తూ నిబంధనలను కచ్చితంగా పాటిస్తే అనేక ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులే అధికంగా ప్రాణాలు కోల్పోతున్నారని అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్‌ను తప్పనిసరిగా అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. గ్రామస్థులు, ముఖ్యంగా మహిళలు ఇలాంటి అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయమని అదనపు ఎస్పీ అన్నారు. రోడ్డు ప్రమాదాలు కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగులుస్తాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. పోలీస్ శాఖతో పాటు ప్రజల భాగస్వామ్యం ఉంటేనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రేగోడ్ ఎస్ఐ పోచయ్య, గ్రామ సర్పంచ్ రాయిపల్లి సురేందర్, గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రంగుల హరివిల్లూ రోడ్డు భద్రతకు బలమైన సందేశం

**– జాతీయ రోడ్డు రవాణా భద్రత మాసోత్సవంలో సంక్రాంతి సంబరాలతో ముగ్గుల పోటీలు**

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ :జనవరి 14**

జాతీయ రోడ్డు రవాణా భద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ రవాణా శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా రోడ్డు భద్రత అవగాహనపై ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థులు మరియు యువతలో రోడ్డు భద్రతపై చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, రంగురంగుల ముగ్గులు సందర్శకులను ఆకట్టుకున్నాయి.
సాంప్రదాయ సంక్రాంతి సంబరాలకు రోడ్డు భద్రత సందేశాన్ని జోడిస్తూ నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలు ప్రజల్లో విశేష స్పందన పొందాయి. రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, అతివేగం ప్రమాదాలు, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే అనర్థాలు వంటి అంశాలను ముగ్గుల రూపంలో విద్యార్థులు అద్భుతంగా ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమాన్ని హుజురాబాద్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ (వాహన తనిఖీ అధికారి) కంచి వేణు సందర్శించి, పోటీలను పరిశీలించి పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. రోడ్డు భద్రతపై కళాత్మకంగా, సృజనాత్మకంగా ఇచ్చిన సందేశాలు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. విజేతలకు బహుమతులు అందజేసి, అందరినీ ప్రోత్సహించారు.
ఈ సందర్భంగా ఎంవీఐ కంచి వేణు మాట్లాడుతూ,
"అతివేగం అనర్థదాయకం. ముందుగా బయలుదేరి క్షేమంగా గమ్యాన్ని చేరడమే నిజమైన విజయం" అని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మోటార్ వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రద్దీగా ఉండే ప్రాంతాలు, మలుపులు, పాఠశాలలు, మార్కెట్ ప్రాంతాలలో వాహనాలను నెమ్మదిగా నడపాలని, సహనంతో ట్రాఫిక్‌ను గమనిస్తూ దాటాలని తెలిపారు.
వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్‌లో మాట్లాడకూడదని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల ప్రాణ నష్టం సంభవిస్తుందని హెచ్చరించారు. ఎదురుగా వాహనాలు వచ్చినప్పుడు రాత్రి వేళల్లో హెడ్‌లైట్‌ను డిప్ చేయాలని, సరైన సమయంలో సరైన హారన్ ఉపయోగించాలని సూచించారు.
నిర్ధారిత స్థలాలలోనే వాహనాలను పార్కింగ్ చేయాలని, రాత్రి వేళల్లో వాహనం నిలిపినప్పుడు తప్పనిసరిగా పార్కింగ్ లైట్లను వెలిగించాలని అన్నారు.
మోటార్ క్యాబ్‌లలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళ్లకూడదని, వాహనం మలుపు తిరిగేటప్పుడు లేదా నిలిపేటప్పుడు చేతితో సరైన సంకేతాలు ఇవ్వాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో పక్కన కూర్చున్నవారితో అనవసర సంభాషణలు చేయరాదని, పూర్తి ఏకాగ్రతతో వాహనం నడపాలని సూచించారు.
అధిక వేగంతో వాహనాలు నడపడం వల్లనే ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీని కారణంగా అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం

# భీమేశ్వర స్వామిని సేవలో రిటైర్డ్ జెసి వెంకటాచారి



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**

తెలంగాణలోనే అతి పెద్ద శైవ క్షేత్రమైన దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని బుధవారం దేవాదాయ శాఖ రిటైర్డ్ జాయింట్ కమిషనర్ వెంకట చారి దర్శించుకున్నారు. తన కుమార్తె రాజన్న ఆలయ ఈఓ రమాదేవితో కలిసి భీమన్నను దర్శించుకున్న ఆయన ముందుగా స్వామివారికి కోడె మొక్కులు చెల్లించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం గావించారు. తన కూతురు ఆలయ ఈఓగా ఉన్నప్పటికీ ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా సామాన్య భక్తుడిగా స్వామిని దర్శించుకున్నారు.

# ఖమ్మం పిలుస్తోంది.. పోయి రావలె!

» సిపిఐ శతాబ్ది ఉత్స వాలు
» జనవరి 18న ఖమ్మం మరోసారి ఎరుపెక్కనుంది.
» ఆకుల అమరయ్య సీనియర్ జర్నలిస్ట్



**జాతీయ భూమి ప్రత్యేక ప్రతినిధి**
మన ఒంట్లోని నెత్తురు ఎరుపు,... గులాబీ రంగు ఎరుపు,... మార్పు కోరే వాళ్ల జెండా ఎరుపు... మలుపు తిరిగే చోటా, ముప్పు నివారించే చోటా ఎరుపు,... మార్కులేసే చోటా ఎరుపే... అయినా శ్రీ.శ్రీ. ఎందుకో 'ఎరుపంటే కొందరికి భయం,.. భయం.. వాళ్లకంటే పసిపిల్లలు నయం.., నయం' అన్నారు.
ఇంతకీ సంగతేంటంటే, కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో పుట్టి వందేళ్లైంది... "తారీఖులు దస్తావేజులు... ఇవి కావోయ్ చరిత్రకర్థం" అంటున్నా ఈ డేట్లపైనా వాళ్లల్లో వాళ్లకి తకరారుంది... సీపీఐకి ఇప్పటికే రజతోత్సవం, స్వర్ణోత్సవం, మణి మహోత్సవం, అమృతోత్సవం జరిగాయి. ఇప్పుడు శతాబ్ది ఉత్సవం. ఇందుకు వేదిక... ఖమ్మంమెట్టు అనే ఖమ్మం. కమ్యూనిస్టుల ఖిల్లా. 2026 జనవరి 18న ఖమ్మం మరోసారి ఎరుపెక్కనుంది... లెక్కకు మిక్కిలి జనం వస్తారని సీపీఐ నేతలు చెబుతున్నారు.
శతాబ్ది ఉత్సవాల ముగింపు మీటింగ్ ముచ్చట్లు చెప్పడానికి– ఈమధ్య కొత్తగూడెం ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ సత్యం, పార్టీ సీనియర్లు పల్లా వెంకటరెడ్డి, పశ్యపద్మ, పార్టీ కంట్రోల్ కమిషన్ చైర్మన్ కె.నారాయణ, నరసింహా లాంటి వాళ్లందరూ మాట్లాడుకుని– మీడియా వాళ్లను మధ్యాహ్నం భోజనానికి రమ్మన్నారు.
నేనూ చాలా కాలం కమ్యూనిస్టు పార్టీల బీట్లను చూసినందువల్లనో లేక మా మంచి మిత్రుడు బొమ్మకంటి కిరణ్ చెప్పడం వల్లనో ఏమో– నేనంటే బాగుండే కె.దశరథ్ ఫోన్ చేసి విషయం చెప్పాడు. కమ్యూనిస్టు పార్టీ పిలుపు కదా, ఉండబట్టలేక నేనూ వెళ్లా. అప్పటికే అందరూ హైదరాబాద్ మినర్వా హొటల్ లో సుఖాసీనులై ఉన్నారు. నాతో పాటు ఈ బీట్ చూసిన పాత మొహాలు రెండుమూడే కనబడ్డా నాయకులందరూ పాతవాళ్లే గనుక బెరుకులేకుండా వెనక సీట్లో కూర్చున్నా.. (పార్లమెంటులో కూడా బ్యాక్ బెంచ్ కి పెద్ద ప్రాధాన్యం ఉంటుంది తెలుసుకదా!).
ఉపన్యాసాలు షురూ అయ్యాయి..
నిజానికి భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) చరిత్ర రాస్తే రామయణం, వింటే మహాభారతం. 1917– రష్యా విప్లవం ప్రపంచాన్ని కుదిపేస్తే ఆ చైతన్య కెరటాలౌ నదీనదాలను, హిమాలయాలను దాటి భారతదేశాన్నీ తాకాయి. వందేళ్ల కిందట ఇంగ్లీషోడి పాలనలో ఇండియాలో రెండు పరస్పర విరుద్ధమైన సిద్ధాంతాలు– సంస్థల రూపంలో పురుడుపోసుకున్నాయి. ఒకటి భారత కమ్యూనిస్టు పార్టీ మరొకటి -- రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్. మహాత్మాగాంధీని మట్టుబెట్టినట్టు ఆరోపణలున్న ఆర్ఎస్ఎస్ నేడు అసాధారణ శక్తి. త్యాగాలు, పోరాటాల పునాదుల మీద పుట్టామని చెప్పే సిపిఐ తుపానులో చిక్కిన నావ.
1925 డిసెంబర్ 26 నుంచి 28 వరకు కాన్పూరులో జాతీయ సదస్సు నిర్వహించాలని బొంబాయిలో ఉండే శ్రీపాద అమృత్ డాంగే, విదేశాల్లో ఉన్న విప్లవకారుడు సత్యభక్త్ లాంటి వాళ్లు అనుకున్నారు. మీటింగు పెట్టారు. 500 మంది వచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)ని అధికారికంగా ప్రకటించారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదం హడలెత్తింది. 'బోల్షెవిక్ ప్రమాదం'పై నిఘా పెంచింది. భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు లాంటి వాళ్ల తలలు తీయించింది. ఊపిరి కాపాడుకున్న అజయ్ ఘోష్ ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి అయ్యారు.
ఇలా అనేకం జరిగాక.. స్వాతంత్ర్యం వచ్చాక.. పార్లమెంటుకు 1951–52లో జరిగిన తొలి ప్రజాస్వామిక ఎన్నికల్లో సిపిఐ దేశంలో రెండో పెద్ద పార్టీ. 1957లో కేరళలో కమ్యూనిస్టు ఈఎంఎస్ నంబూద్రిపాద్ సర్కార్.. ఇక అధికారమే తరువాయి అనుకుంటుంటే కాంగ్రెస్ ఊరకుంటుందా? రెండేళ్లు తిరక్కుండానే నంబద్రిపాద్ ను బర్తరఫ్ చేసేసింది. కమ్యూనిస్టులు కుయ్యోమొర్రో అనేట్టు చేసింది. అయినా ఈ మొండోళ్లు పట్టువీడకుండా జనంలో ఉన్నారు. 1964 వరకు 3 లోక్‌సభల్లో ప్రధాన ప్రతిపక్షం సీపీఐ.
ఇంతలో వీళ్లలో వీళ్లకే ముసలం.. ఆలోచనలు, వ్యూహాలు మారాయి. మార్క్స్, ఏంగెల్స్, లెనిన్, స్టాలిన్, మావో.. మొదటి ముగ్గురు అందరికీ ఓకే.. చివరి ఇద్దర్లోనే తేడా.. వ్యూహాల మార్పు.. నిషేధాల మధ్య పార్టీ సభ్యత్వ పతనం. 1964లో సీపీఐ మహా చీలిక, సీపీఐ(ఎం) అవతరణ.
ఆ తర్వాతి కాలప్రవాహంలో కొడవలి పదును తగ్గింది. కంకులు చెల్లాచెదరయ్యాయి. చీలికలు 'అనివార్యం' అయ్యాయి. అంతమాత్రాన కమ్యూనిస్టులు కాడిపడేస్తారా!.
కొన్ని రోజులు భారంగా అనిపించవచ్చు, దానర్థం ఆగిపోయారని కాదు. పురోగతి నెమ్మదిగా ఉన్నా, అదీ పురోగతే. ఓటమి గెలుపునకు పునాది. జీవితాల్ని ఫణంగా పెట్టి పోరాటాలకు పదును పెట్టే లక్షలాది మంది కార్యకర్తలు, నాయకులు, పార్టీ హోల్ టైమర్లు కమ్యూనిస్టు పార్టీలకు పెట్టని కోటలు.
ప్రముఖ మార్క్సిస్ట్ సిద్ధాంతవేత్త అనిల్ రాజిమ్వాలే చెప్పినట్టు -- "కమ్యూనిస్టులు మారుతున్న కాలానికి తగ్గట్టుగా మారి" జనంలో నిలబడతారు, కొట్లాడతారు.
ఆ స్ఫూర్తికి ఈ వందేళ్ల ఉత్సవం సాయపడుతుందని అందరూ చెప్పి చేతులు కడుక్కుంటుంటే మా మిత్రుడు పి. ఆంజనేయులు "ఓ ఫోటో దిగుదామా" అన్నాడు. ఇంతలో అటొచ్చిన సహచరులు సతీష్ ఓరుగంటి, నాదెండ్ల తిరుపతయ్య, శ్రీనివాస్, అజిత.. 'మేము రావొద్దా' అన్నారు. అదిగో అలా వచ్చిందే ఈ ఫోటో.
తిండి తిన్నాక 'ఇక బయల్దేరదామా' అని మరో మిత్రుడు మురళికృష్ణ అంటుంటే ఇంతదూరం వచ్చి మఖ్దూం గారి పటాన్ని చూసి ఆయనకో దండం పెట్టి వద్దామన్నా. ఆయన పేరిటున్న భవనం ఈ నూరేళ్ల పండక్కి సర్వాంగ సుందరంగా తయారైంది. కమ్యూనిస్టు ఉద్యమానికి ఊపిరి పోసిన యోధులు, తెలంగాణ సాయుధ పోరాటాన్ని నడిపిన వీరులు, అసువులు బాసిన అమరులు ఎందరెందరివో చిత్రపటాలు దర్శనం ఇచ్చాయి. అందరికీ తలలు వంచి నమస్కరించాం. నాలుగంతస్థులు తిప్పి చూపిన కూనంనేనికి ధన్యవాదాలు చెప్పి మఖ్దూం భవన్ ముందు ఇలా ఓ ఫోటో దిగి ఆఫీసుల బాట పట్టాం.

## గోల్డ్ కప్ విజేతగా నిలిచిన శేకాపూర్







**జహీరాబాద్ జాతీయ భూమి ప్రతినిధి జనవరి :14**
క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రమశిక్షణ, అంకితభావంతో ఆడిన వారు గెలిచారని, ఖిజార్ యాఫై గోల్డ్ కప్ విజేతగా నిలిచిన శేఖపూర్ జట్టుకు అభినందనలు అని అసెంబ్లీ బిఆర్ ఎస్ అసెంబ్లీ ఫ్లోర్ డిప్యూటీ లీడర్ తన్నీరు హరీష్ రావు అన్నారు బాగారెడ్డి క్రీడా మైదానంలో బుధవారం నాడు ఖిజర్ యఫై గోల్డ్ కప్.4 కప్ ఫైనల్ క్రికెట్ పోటీలు నరాలు తెగెంత ఉత్కంఠ భరితంగా సాగాయి.మధ్యాహ్నం జరిగిన ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యేలు కొన్నింటి మాణిక్ రావు,చింత ప్రభాకర్ డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ మాట్లాడుతూ ఖిజర్ యఫై గోల్డ్ కప్ తో స్థానిక క్రీడాకారులకు ఐపీఎల్, రంజి ట్రాఫీ, జోనల్, రాష్ట్రస్థాయి ఆటగాళ్లను జహీరాబాద్ లాంటి ద్వితీయ శ్రేణి నగరంలో తీసుకొనివచ్చి ఆడించడం ద్వారా యువత ఎంతో నేర్చుకోవచ్చని, ఈ టొర్ని ద్వారా జహీరాబాద్ పేరు దేశంలో మారుమోగుతుందని, దేశం నలుములల నుంచి క్రీడాకారులను పరిచయం చేసి స్థానిక యువకులను క్రికెట్ పై మక్కువ పెరిగే విదంగా ఖిజర్ యఫై చొరవ చూపడం అభినందనీయం అని, టొర్ని గెలిచిన జట్టుకు 7 లక్షల విన్నర్, 4 లక్షల రన్నర్ ప్రైజ్ మనీతో టొర్ని నిర్వహిస్తూ ఇక్కడి నుంచి ఆటగాళ్లను రంజి, జోనల్ స్థాయి ఆటల్లో ప్రమోట్ చెయ్యాలని అన్నారు. జై సేవాలాల్ జహీరాబాద్ మరియు షెకాపూర్ సీసీ జట్ల మధ్య జరిగిన పోరులో టాస్ ఓడి శేఖపూర్ సీసీ బ్యాటింగ్ చెయ్యడంతో నిర్ణిత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టనికి 160 పరుగులు చేయడంతో 161 పరుగుల లక్ష్యంతో బరిలోకి జై సేవాలాల్ సీసీ జట్టు 19 ఓవర్లలో 154 పరుగులు చేసి ఆలౌట్ అవ్వడంతో 6 పరుగుల తేడాతో విజయం సాధించి ఖిజార్ యఫై గోల్డ్ కప్.4 ఛాంపియన్ గా అవతరించింది. అల్రౌండర్ విశాల్ కు మ్యాన్ అఫ్ ది మ్యాచ్ అవార్డును ఇచ్చారు. మ్యాన్ అఫ్ ది సిరీస్ గా విశాల్ గోదార కు ముఖ్య అతిధుల చేతుల మీదుగా వెయ్యి రూపాయల నగదు, ట్రాఫీ ఇచ్చారు.

## గోదారంగనాథస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం



**అమీర్పేట్ (జాతీయ భూమి ప్రతినిధి ) జనవరి 14**
ఈరోజు బాల్కంపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం గోదారంగనాథస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమీర్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ కేతినేని సరళ హాజరై దేవుని ఆశీస్సులు పొందారు. అలాగే కసాని శ్రీశైలం గౌడ్ ఉపాధ్యక్షులు, మహాంకాళి సికింద్రాబాద్ జిల్లా అనంత పావన్ కుమార్ అమీర్‌పేట్ డివిజన్ అధ్యక్షులు జనరల్ సెక్రటరీలు చందు ముదిరాజ్ రజిత రెడ్డి తో పాటు బీజేపీ సీనియర్ నాయకులు, బీజేపీ కార్యకర్తలు, మహిలా మోర్చా, యువ మోర్చా సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.ఈ తిరుకళ్యాణ మహోత్సవం భక్తి, ఐక్యత, సామూహిక భాగస్వామ్యానికి ప్రతీకగా నిలిచింది.

## జర్నలిస్టులపై జరుగుతున్న అక్రమ అరెస్టులు సమంజసం కావు

– జర్నలిస్ట్ సంఘాల నాయకులు



**జాతీయ భూమి, సంగారెడ్డి ప్రతినిధి:**
జర్నలిస్టులపై జరుగుతున్న అక్రమ అరెస్టులు, పోలీసుల ఓవర్ యాక్షన్ ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, తెలంగాణ యూత్ జర్నలిస్టుల ఫెడరేషన్ నేతలు పంతాటి రవీందర్, తనుగుల జితేందర్ రావులు తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఫోర్త్ ఎస్టేట్ గా భావించే మీడియాను అనుగదొక్కాలనే ఉద్దేశంతోనే ఇటువంటి చర్యలు చేపడుతున్నారని వారు మండిపడ్డారు. ముగ్గురు ఎన్‌టీవీ ( ఎన్ టీ వి) జర్నలిస్టులను అర్ధరాత్రి వేళ అరెస్ట్ చేయడం అత్యంత బాధాకరమని, ఇది తెలంగాణ రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛపై గొడ్డలి పెట్టుల అభివర్ణించారు. ప్రశ్నించే గొంతులను నొక్కివేయాలనే ధోరణితో ప్రభుత్వ యంత్రాంగం వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు. మీడియా కార్యాలయాల్లోకి పోలీసులు వెళ్లి సోదాలు నిర్వహించడం, జర్నలిస్టులను నేరస్తుల్లా చూడడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తెలిపారు. జర్నలిస్టులు ప్రజల తరఫున ప్రశ్నిస్తుంటే వాటికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, కానీ ప్రశ్నించిన వారినే అరెస్ట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేశారు.
రాష్ట్రంలో ఇటువంటి చర్యలు కొనసాగితే మీడియా స్వేచ్ఛ పూర్తిగా ప్రమాదంలో పడుతుందని వారు హెచ్చరించారు. జర్నలిస్టులపై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, అరెస్ట్ చేసిన ముగ్గురు ఎన్‌టీవీ జర్నలిస్టులను ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇలాగే భవిష్యత్తులో జర్నలిస్టులపై అక్రమ చర్యలు పునరావృతమైతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు, నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, పత్రికా స్వేచ్ఛ కోసం జర్నలిస్టులంతా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

## ఘనంగా సంక్రాంతి వేడుకలు

– ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు అందించిన దాత్రి నాథ్

**జాతీయ భూమి విలువ ప్రతినిధి శేరిలింగంపల్లి**







సంక్రాతి పర్వదిన ఉత్సవాలలో భాగంగా మదీనాగూడ విలేజ్ లో స్థానిక నాయకుడు జీడిగింజల వెంకటేష్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాఫీజ్ పేట్ యువనాయకులు ధాత్రీనాథ్ గౌడ్ వారి సతీమణి సింధు ముఖ్య అతిథులుగా పాల్గొని గెలుపొందిన విజేతలకు బహుమతులు, అలాగే పోటీలో పాల్గొన్న దాదాపు 50 మంది పోటీదారులందరికి ప్రోత్సాహక బహుమతులను ధాత్రీనాథ్ గారు మరియు సింధు గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిష్టయ్య ముదిరాజ్, మల్లేష్ యాదవ్, జంగయ్య, జనార్ధన్ గౌడ్, యాదగిరి ముదిరాజ్, బాబూమోహన్ మల్లేష్, అశోక్ గౌడ్, బీరప్ప, రమేష్, బాలరాజ్,ఎల్లారావు, రవి వద్దిరాజ్ మరియు ఆశ తదితరులు పాల్గొన్నారు.

## పిండివంటల ఘుమఘుమలు







**జాతీయ భూమి, హైదరాబాద్, జనవరి 14:**
సంక్రాంతి అంటేనే పిండివంటల ఘుమఘుమలు నోరూరిస్తుంటాయి. నగరంలో గాలిపటాలు ఎగురవేయడంతో పాటు ఇంట్లో తయారు చేస్తున్న పిండివంటలతో సంక్రాంతి పండుగ ఎంతో హుషారుగా నిర్వహిస్తుంటారు. కాలక్రమంలో రెడీమేడ్ పిండివంటలు అందుబాటులోకి రావడంతో క్షణాల్లో కొనుగోలు చేస్తూ పండుగలు చేసుకుంటున్నారు. మరికొందరి ఇంట్లో తయారీకి సిద్ధమైపోయారు. ఈ నేపథ్యంలో నోరూరించే తెలంగాణ రుచులు పేరుతో మార్కెట్లో రుచిచూపించడానికి పిండివంటలు సిద్ధంగా ఉన్నాయి. అభిరుచులకు అనుగుణంగా తెలంగాణ రుచుల పిండి వంటలు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. తెలంగాణ పిండివంటలు ముందస్తు ఆర్డర్లు ఇచ్చి తెచ్చుకుంటున్నారు. దీనికితోడు తెలంగాణ పిండివంటలను వినియోగదారులకు పరిచయం చేస్తుండటంతో ప్రజలు ఆక ర్షితులై ఎంతో మక్కువతో కొనుగోలు చేస్తున్నారు. పండుగకు ప్రత్యేకంగా సకినాలు, అరిసెలు, నువ్వుల లడ్డూలు, పల్లీ చెక్కలు, జంతికలు, చేగోడీలు, బూందీ లడ్డూలు తదితరవి రూ.300–500వరకు కేజీ చొప్పున అందుబాటులో ఉన్నాయి.

### సేల్స్ బాగున్నాయి

తెలంగాణ పిండివంటలు పండుగల సందర్భంగా విశేషంగా అమ్ము డుపోతున్నాయని, సంక్రాంతి పండుగకు మాత్రం గిరాకీ అధికంగా ఉంటుందని తిలక్ నగర్ లోని తెలంగాణ పిండి వంటలు యజమాని ప్రదీప్ రావు తెలిపారు. పిండివంటలతో పాటు నువ్వుల లడ్డులు, పల్లీ చెక్కలు తదితర పదార్థాల సేల్స్ అధికంగా ఉంటాయి. మార్కెట్లో ఎన్నో విధాల తినే వస్తువులు ఉన్నప్పటికీ సంక్రాంతి పండుగకు మాత్రం పిండివంటలు అధికంగా

## మాజీ ఎమ్మెల్యే "సత్తి" కి సంక్రాంతి శుభాకాంక్షలు

**జాతీయ భూమి తూ.గో.జిల్లా ప్రతినిధి (సత్తి వెంకట రెడ్డి,అనపర్తి):**



వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ని పార్టీ యువజన విభాగం నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు.బుధవారం అనపర్తి గంగిరెడ్డి నర్సింగ్ హెూమ్ ఆవరణలో అనపర్తి మండలం కుతుకులూరు కు చెందిన పార్టీ జిల్లా యువజన విభాగం కార్యవర్గ సభ్యులు కర్రి వీర్రాఘవరెడ్డి, గ్రామ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు గొలుగూరి సురేందర్ రెడ్డి, ఫ్రెండ్స్ సర్కిల్ మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ని కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.